

ఇంజనీరింగ్ కళాశాలలో బౌన్సర్ల వ్యవస్థను రద్దు చేయాలి

విశ్వంభర, హైదరాబాద్ : ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బౌన్సర్ల వ్యవస్థ రద్దు చేయాలని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్, వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తంని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు లక్షలకు లక్షల రూపాయలు వసూలు చేస్తూ,కనీస మౌలిక వసతులు కల్పించడంలో విలమయ్యారని ఆరోపించారు. బి కేటగిరి నోటిఫికేషన్ రాకముందే మేనేజ్మెంట్ సీట్లను 15 లక్షల నుంచి 20 లక్షలకు అమ్ముకుంటున్నారన్నారు. ఎలా తీసుకుంటారని ప్రశ్నించేందుకు వెళ్లే విద్యార్థి, కుల ప్రజా సంఘాలను అడ్డుకోవడమే కాకుండా వారు భౌతికదారులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాకుండా అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారని లింగం లింగం గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలు..

విశ్వంభర, ఇనుగుర్తి: లోకపావని చిన్ననాగారం మహిమాన్విత శ్రీ ముత్యాలమ్మ తల్లికి మండల కేంద్రం ఇనుగుర్తి యాదవ కులస్తులు బుధవారం బోనాల జాతర నిర్వహించారు. డబ్బు చప్పుళ్లహోరు, శివశక్తుల పూనకాలు,మేకపోతుల బండ్లు,కల్లు కావళ్ళు తో జై ముత్యాలమ్మ తల్లి నామ స్మరణ జోరులో మహిళలు బోనాలను ఎత్తుకొని అమ్మవారి దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.అత్యంత భక్తి శ్రద్ధలతో జగజ్జనని ముత్యాలమ్మ తల్లి ఆలయంలోకి ప్రవేశించి మొక్కులు తీర్చుకున్నారు. పాడిపంటలతో సుఖ సంతోషంగా ఉంటుండాలని వేడుకున్నారు. అంతకమునుపు ముత్యాలమ్మ మారమ్మ పెద్దమ్మ లోతు గుంట మైసమ్మ తల్లులకు ఆలయంలో పట్నాలు వేశారు.

కేటీఆర్‌ను కలిసిన రవీందర్ యాదవ్

విశ్వంభర, శేరిలింగంపల్లి : బుధవారం బారాస మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని కలిసిన శేర్లింగంపల్లి నాయకులు ఇంచార్జ్ రవీందర్ యాదవ్.గౌరవ ప్రదంగా కలిసి తిరుపతి ప్రసాదాన్ని కేటీఆర్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో కేటీఆర్ గారు రవీందర్ యాదవ్ తో నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ మరింత దూసుకుపోవాలని సూచించారు. కేటీఆర్ గారు సూచనలు నేను ఎల్లవేళలా పాటించి ముందుకు పార్టీని తీసుకెళ్తానని మాట ఇవ్వడం జరిగింది.

నగరంలో నాలా విస్తరణ పనులు

చింతల బస్తీలో నాలా ఆక్రమణలను తొలగించిన హైడ్రా

విశ్వంభర, హైదరాబాద్ : నగరంలో నాలా విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. బుధవారం చింతల బస్తీలో నాలా ఆక్రమణలను హైడ్రా తొలగించింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 వద్ద ఉన్న కల్వర్టుకు చింతల బస్తీ వైపు ఆక్రమణలు జరిగాయి. మొత్తం 15 మీటర్ల వెడల్పు కల్వర్టు కింద ఉండగా చింతలబస్తే వైపు 7 మీటర్ల మేర కబ్జా జరిగినట్టు నిర్ధారణకు వచ్చిన హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగాంచారు. ఇసుక, చిన్న సిమెంట్ దుకాణంతో పాటు కల్లు కాంపౌండ్ రేకుల షెడ్డు ను తొలగించారు. పించను ఆఫీసు వద్ద ఉన్న కల్వర్టు ను పూర్తి స్థాయిలో హైడ్రా విస్తరిస్తోంది. శంకర్పల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి మొదలై నాగులపల్లి, పుప్పాలగూడ, మణికొండ, దర్గా, మేహిదీపట్నం, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, చింతలబస్తి, తుమ్మలబస్తీ మీదుగా హుస్సేన్ సాగర్ కలిసే చారిత్రక బుల్కాపూర్ నాలా సాఫీగా సాగేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటోంది.

జర్నలిస్టు కృష్ణం రాజు అరెస్టు

విశ్వంభర, అమరావతి : 'అమరావతి వేశ్యల రాజధాని' అంటూ జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజును ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతనిని విశాఖపట్నం సమీపంలో తగరపువలస వద్ద బుధవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. విజయనగరంలోని సన్నిహితుడి నివాసంలో రెండుమూడు రోజుల పాటు దాక్కున్న కృష్ణంరాజు.. అక్కడి నుంచి మరో ప్రాంతానికి వాహనంలో పారిపోతుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. ప్రాథమిక విచారణ అనంతరం ఆయన్ను అక్కడి నుంచి బుధవారం రాత్రి గుంటూరుకు తరలించారు. గురువారం కోర్టులో హాజరుపరుస్తారు. ఈ నెల 6వ తేదీన సాక్షి టీవీ ఛానల్‌లో ప్రసారమైన 'కేఎస్ఆర్ లైవ్ షో' చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వీవీఆర్ కృష్ణంరాజు అమరావతి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా అత్యంత హేయమైన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అనేక పోలీసుస్టేషన్లలో ఫిర్యాదులు అందాయి. అమరావతి ఐకాస దళిత నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదుపై తుళ్లూరులో నమోదైన కేసులో కృష్ణంరాజే ప్రధాన నిందితుడు (ఏ1). ఇదే కేసులో రెండో నిందితుడైన (ఏ2) సాక్షి టీవీ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావును ఇప్పటికే అరెస్టు చేశారు.

బండ్లగూడ పాఠశాల దుస్థితిపై

చలించిన మధుయాష్కి గౌడ్

- తనతోపాటు వచ్చిన అందరితో అప్పటికప్పుడు సహాయం అందజేత
- పాఠశాలకు మరమ్మత్తులు ప్రారంభం
- జిల్లా మంత్రి, కలెక్టర్ తో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ

విశ్వంభర, ఎల్‌బీనగర్ : మాజీ ఎంపీ,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మధు యాష్కి గౌడ్,బుధవారం బండ్లగూడ లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాత గోడలు వర్షానికి కురిసే రేకుల షెడ్డు,నేలపై ఎలుకలు చేసిన రంధ్రాలు చూసి చలించిపోయాడు.తక్షణమే తన జేబులో నుంచి డబ్బులు తీశాడు.వచ్చింది ఫోటోలు దిగి షో చేయడానికి కాదు..మీరు కూడా సహాయం చేయండి అంటూ తన వెంట వచ్చిన నాయకులు,కార్యకర్తలు అందరికీ ఒక హితబోధ చేశాడు. దీంతో తలా రూ.1000 సహాయం చేశారు. అందరి సహాయంతో పోగుపడిన డబ్బులతో ఆ పాఠశాల రేకుల షెడ్డువర్షానికి కురవకుండా చేయడంతో పాటు,వెను వెంటనే మరమ్మత్తుల పనులు ప్రారంభింప చేశారు. నాయకులు జనాల్లోకి వచ్చినప్పుడు పై పైన షో చేస్తుంటారు.ఇది చేస్తాం అది చేస్తామంటూ చెప్పి వెళ్తారు. కానీ అందుకు భిన్నంగా మధుయాష్కీ గౌడ్ వ్యవహరిస్తూ తనదైన శైలిని చాటుకున్నారు.పర్యటనలో భాగంగా నాగోల్ డివిజన్ బండ్లగూడ స్కూల్ ను బుధవారం పరిశీలించారు. 100 మంది విద్యార్థులు ఉన్న ఆ పాఠశాలను చూసి తక్షణం పై విధంగా స్పందించారు.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి ఆ పనులు అయ్యేంతవరకు,విద్యార్థులు ఎలా ఉండగలరని ఆలోచించారు.తక్షణం సహాయం చేయడం ఒక నాయకుడి విధిగా భావించి పాఠశాల భవనానికి మరమ్మత్తులు ప్రారంభించారు. అంతే కాకుండా కుర్చీలు, టేబుల్స్ ను తాను పంపిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి నూతన పాఠశాల భవనం నిర్మాణంపై డీఈఓ తో పాటు ఇతర ఉన్నతాధికాలతో మాట్లాడారు. పాఠశాల నిర్మించే కొంత మేర స్థలానికి సంబంధించి కోర్ట్ కేసు ఉన్నందున,మిగతా స్థలంలో పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు,కలెక్టర్ తో మాట్లాడి పాఠశాల భవన నిర్మాణం చేయిస్తామని స్థానికులతో ఆయన పేర్కొన్నారు.బండ్లగూడ పాత గ్రామంలో అడ్డగోలుగా తోవ్వేసిన రోడ్లను పరిశీలించారు. జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఆయన తవ్వేసిన తర్వాత వెంటనే కొత్తగా రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు నిర్మించే చర్యలు ప్రారంభించాలని సూచించారు. బండ్లగూడ లోని మహిళా భవనాన్ని సందర్శించారు. ఆ భవన ప్రాంగణంలోని స్థలంలో ఓపెన్ జిమ్ తో కూడిన పార్కును అభివృద్ధి చేయిస్తామని స్థానికులతో పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్,బండ్లగూడ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెరుకు భవాని శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్,బుడ్డ సత్యనారాయణ,బీమిడి రామకృష్ణారెడ్డి,చెరుకు జంగయ్య గౌడ్, సహదేవ్ గౌడ్, పంగా గౌతం,తూర్పాటి జగదీష్,నూనెమూతల లక్ష్మయ్య,టి నారాయణ,కే రాఘవేందర్ గౌడ్,తూర్పాటి సతీష్,ఎన్ రాఘవేందర్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడ్ ఆఫ్ తెలంగాణ ఆచీవర్

అవార్డు అందుకున్న శ్రీధరాచార్యులు

విశ్వంభర, తొర్రూర్: తొర్రూర్ మండలం అమ్మా పురం గ్రామం కు చెందిన ప్రఖ్యాత వ్యాఖ్యాత, మధురమైన పాటలు వినిపించే సుస్వర గాయకులు, బెస్ట్ క్రికెట్ క్రీడాకారుడు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2023 గ్రహీత రంయ్యాల శ్రీధరాచార్యులకు ఫ్రైడ్ ఆఫ్ తెలంగాణ ఆచీవర్ అవార్డు స్వీకరించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర అవతరణ ది నోత్సవ వేడుకల సందర్భములో హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ప్రగతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమం లో వరంగల్ నగరంలో ఉద్యోగరీత్యా నివాసం ఉంటున్న రంయ్యాల శ్రీధరాచార్యులను కార్య క్రమ ముఖ్య అతిధి సినినటులు బాబు మోహన్ చేతుల మీదుగా ఫ్రైడ్ ఆఫ్ తెలంగాణ ఆచీవర్ అవార్డు శాలువా షీల్డ్ అందచేసి సత్కరించారని శ్రీధర్ తెలిపారు ఫౌండేషన్ చైర్మన్ వల్లూరి శ్రీనివాస రాజు అధ్యక్షతన జరిగిన కార్య క్రమానికి అతిధులుగా మల్కజ్ గిరి అడిషినల్ డిసిసి వెంకట రమణ,మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాలచారి,ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర, సంఖ్య శాస్త్ర నిపుణులు దైవజ శర్మ,సిని నటులు దొరై స్వామి రాజు ఫౌండేషన్ మహిళ అధ్యక్షురాలు కాచే క్రిష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి క్రిష్ణ వేణి, శ్రీధరాచార్యులు వ్యాఖ్యాత లుగా వ్యవహరించినారు. తనకు ఈ అవార్డు అందచేసిన సంస్థ చైర్మన్ శ్రీనివాస రాజు కు ,ముఖ్య అతిధి బాబు మోహన్ ,అతిధులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియ చేశారు.గతంలో శ్రీధరాచార్యులు నారా చంద్ర బాబు నాయుడు,అక్కినేని నాగేశ్వరరావు,సి.నారాయణ రెడ్డి, సినీ హిరో సుమన్,కోదండరామ్ ప్రముఖుల చేతుల మీదుగా సన్మానాలు పొందిన శ్రీధరాచార్యులు ఇప్పటి వరకు రెండు వందలకు పైగా అవార్డులు అందుకొని ఐదు వందలకు పైగా సన్మానాలు పొందారు.

శ్రీధరాచార్యులు ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే కాకుండ ఢిల్లీ, సూరత్,బెంగళూరు లో తెలుగు వారి కార్య క్రమాలలో పాల్గొన్నారు.వీరు పాడిన బడిబాట పాట "రారా బడికి రా" పాట రెండు తెలుగు రాష్ట్రాల లో బహుళ ప్రాచుర్యం పొందింది.విద్యారంగంలో వీరి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో 2023 లో సత్కరించింది. శ్రీధరాచార్యులు వరంగల్ నగరంలోని పోచమ్మ మైదానం దగ్గర ఎల్ బి నగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీ లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆనేక సాంస్కృతిక సంస్థలు నిర్వహించిన అనేక కార్య క్రమాలను తన మాట పాటతో అహ్లాద పరుస్తు ఉంటారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక రచయిత సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు శ్రీధర్ ఆచార్యులకు అభినందనలు తెలుపుతు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే రంయ్యాల శ్రీధరాచార్యులు మరెన్నో అవార్డులు,సన్మానాలు అంతర్జాతీయ స్థాయిలో పొందాలని మనస్ఫూర్తి గా కోరుతున్నామన్నారు.

గీతంలో అగ్ని ప్రమాదాల నివారణ మాక్ డ్రిల్

విశ్వంభర, సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం సమగ్ర అగ్ని ప్రమాదాల నివారణ మాక్ డ్రిల్, భద్రతా విన్యాసాలను నిర్వహించారు. వివిధ విభాగాలలోని అధ్యాపకులు, సిబ్బంది, ఉప సిబ్బందిలో భద్రతా అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితులలో సమర్థంగా స్పందించడం, సురక్షిత ప్రాంతాలకు వేగంగా తరలిపోవడంపై గీతం సిబ్బందికి అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాద హెచ్చరిక సైరన్ మోగినప్పుడు తక్షణ, క్రమబద్ధమైన తరలింపు యొక్క ప్రాముఖ్యతను గీతంలోని అగ్నిమాపక, భద్రతాధికారి రవి ప్రకాష్ వివరించారు. ఏదైనా ప్రమాద సంకేతం అందుకున్న మరుక్షణమే సిబ్బంది అంతా భవనాన్ని ఖాళీ చేసి ప్రవేశ ద్వారాల పక్కనున్న ఖాళీ ప్రదేశాలు, లేదా ఆటస్థలంలోకి చేరుకోవాలని సూచించారు. ఆ సమయంలో లిఫ్ట్ లను ఎట్టి పరిస్థితులలో నూ వినియోగించకూడదని ఆయన స్పష్టీకరించారు. సురక్షిత ప్రదేశానికి చేరుకున్నాక భద్రతా సిబ్బంది, భద్రతా మార్షల్స్ మార్గదర్శకాలను అందరూ పాటించాలని, వారు స్పష్టమైన ఆదేశాలు జారీచేసేవరకు అక్కడే వేచి ఉండాలని ప్రకాష్ చెప్పారు.నిజమైన అత్యవసర పరిస్థితిలో గీతం సిబ్బంది యొక్క సంసిద్ధతను తెలియజేయడానికి, ప్రతి ఒక్కరి భద్రతను నిర్ధారించడానికి ఈ మాక్ డ్రిల్ నిర్వహించినట్టు రవి ప్రకాష్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా, అందులో పాల్గొన్న వారందరికీ అగ్నిమాపక పరికరాల వినియోగంపై తర్ఫీదునిచ్చారు. వాటిని ఎలా వినియోగించాలో, గాలి వాలుకు వ్యతిరేకంగా ఉండి మంటలను ఎలా అదుపు చేయాలో, ఏయే ప్రమాదాలలో ఎటువంటి పరికరాలను వాడాలో వివరించారు. అగ్ని నివారణ పద్ధతులపై సిబ్బందిలో విశ్వాసాన్ని పెంపొందించారు.ఈ కార్యక్రమంలో ఆతిథ్య విభాగం క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది, హౌస్ కీపింగ్, భద్రతా సిబ్బంది తదితరులు చురుకుగా పాల్గొన్నారు. సురక్షితమైన ప్రాంగణ వాతావరణాన్ని నిర్వహించడానికి సమిష్టి నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.మాక్ డ్రిల్ ద్వారా గీతంలో భద్రత, సంసిద్ధత సంస్కృతిని పెంపొందించడంతో పాటు అత్యవసర పరిస్థితిలో నిర్ణయాత్మకంగా వ్యవహరించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో సిబ్బందిని సన్నద్ధం చేశారు.

కుంగిపోయే ప్రాజెక్టు చైనాలో కడితే కఠినంగా శిక్షించేవారు: ఎంపీ చామల

ఢిల్లీ: కాళేశ్వరం లాంటి కుంగిపోయే ప్రాజెక్టును చైనాలో కట్టి ఉంటే కేసీఆర్‌కు అవార్డు వచ్చేదంటూ కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఇలాంటి కూలిపోయే ప్రాజెక్టును ఆ దేశంలో కట్టి ఉంటే కఠినంగా శిక్షించే వారన్న విషయం గుర్తుంచుకోవాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం ఇక్కడ తెలంగాణ భవన్‌లో విలేకర్లతో మాట్లాడారు.

''కేసీఆర్ చేసిన పాపమే ఆయన్ను వెంటాడుతోంది. పదేళ్లు బ్రహ్మాండమైన పాలన చేశామంటున్న కేటీఆర్.. ఇప్పుడు తన తండ్రి సంజాయిషీ ఇచ్చుకోవడం కోసం జస్టిస్ ఘోష్ కమిటీ ముందు హాజరవడాన్ని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. త్వరగా కట్టాలి, కమీషన్లు దండుకోవాలనే దురుద్దేశాల వల్లే ఈ ప్రాజెక్టు కుంగిపోయింది'' అని చామల ధ్వజమెత్తారు.

శోభనాద్రిపురంలో రెవిన్యూ సదస్సు

విశ్వంభర, రామన్నపేట: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట మండల తహసిల్దార్ లాల్ బహదూర్ అన్నారు. గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని శోబనాద్రిపురం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ తో పాటు ఆర్ఐ, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ ప్రారంభం

విశ్వంభర, కేసముద్రం : కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని గిర్నీ తండా. భూక్య తండా, కేంద్రంలో. స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈరోజు నుండి అంగనవాడి కేంద్రంలోని ఎగ్ బిర్యానీ మాజీ వార్డ్ మెంబర్ రమేష ప్రారంభించి తను మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పోషక విలువలతో కూడిన ఎగ్ బిర్యానీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శిరంశెట్టి రమాదేవి భూక్య కవిత హెల్పర్స్ వెంకటలక్ష్మి కవిత తల్లిదండ్రులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను కలిసిన నరేందర్ గౌడ్

విశ్వంభర, హైదరాబాద్: రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు టైగర్ ఆర్.కృష్ణయ్యని ,నల్లగొండ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి చిరు సన్మానం చేశారు.బిసి గురుకుల పాఠశాలలో నిరుపేదలకు అవకాశం కల్పించాలని,తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలలో అధికంగా ఫీజులు,డొనేషన్ల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిపై తక్షణమే చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని నరేందర్ గౌడ్,ఆర్ కృష్ణయ్యకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ మరుగుదొడ్డిలో భారీ కొండచిలువ

విశ్వంభర, కమలాపూర్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని మరుగుదొడ్డిలో భారీ కొండచిలువ కలకలం రేపింది. బుధవారం కేజీబీవీ ఎస్వో అర్చన, ఉపాధ్యాయులు పారిశుద్ధ్య సిబ్బందితో శౌచాలయాలను శుభ్రం చేయిస్తుండగా.. ఓ మరుగుదొడ్డిలో కొండచిలువ కనిపించింది. వారిచ్చిన సమాచారంతో అటవీశాఖ బీట్ అధికారి అశోక్, హనుమకొండలోని జూపార్కు సిబ్బంది దాన్ని పట్టుకొన్నారు.